

ధర్పల్లిలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో నృత్యం చేస్తున్న చిన్నారులు


వినాయక్‌నగర్‌లోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో..


సారంగాపూర్ ఉన్నత పాఠశాలలో..


నగరంలో ఇంద్రాణి పాఠశాలలో వివిధ వేషధారణల్లో చిన్నారులు

ఘనంగా బాలల దినోత్సవం


రెడ్‌క్రాస్‌లో తలసేమియా బాధితులకు పండ్ల కిట్స్ పంపిణీ చేస్తున్న ఎన్‌పీడీసీఎల్ సిబ్బంది


మహాలక్ష్మీనగర్‌లోని రెయిన్‌బో పాఠశాలలో ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో గురువారం భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలు బడుల్లో స్వయంపాలన సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు హెచ్‌ఎంలు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పలు పాఠశాలల్లో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. నాగారంలో నిర్వహించిన బాలల దినోత్సవంలో బాలల న్యాయ మండలి చైర్‌పర్సన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుష్బు ఉపాధ్యాయ్ పాల్గొన్నారు. నిజామాబాద్‌లోని రెడ్‌క్రాస్‌లో తలసేమియా వ్యాధి పిల్లలకు టీజీఎన్‌పీడీసీఎల్ సిబ్బంది పండ్లు, అన్నదానం చేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో నెహ్రూ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో నెహ్రూ చిత్రపటం, విగ్రహాలకు వారు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. రాష్ట్ర ఉర్దూఅకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి రాంభూపాల్, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గుండారం పాఠశాలలో స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు


నగరంలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


సిరికొండలో..


నగరంలోని బర్కత్‌పుర పాఠశాలలో..


ధర్మారంలోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్‌లో..


నగరంలో ఐఎంఏ, పిల్లల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో..


కలిగోట్‌లోని సిద్ధార్థ పాఠశాలలో..


కోటగల్లి ప్రాథమిక పాఠశాలలో..

క్లుప్తంగా

స్పాట్ అడ్మిషన్లు నిర్వహించండి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ ఎల్‌ఎల్‌బీ విభాగంలో మిగిలి పోయిన సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయాలని స్కాలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల రవి కోరారు.ఈమేరకు గురువారం వారు వీసీ యాదగిరిరావును కలిసి వినతిపత్రం అందజేశారు. వర్సిటీ సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం వీసీ యాదగిరిరావును సత్కరించారు. రవీందర్ నాయక్, బికోజీ, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ బ్రోచర్ ఆవిష్కరణ



తెయూ (డిచ్‌పల్లి): గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్ షిప్‌వీక్–2024 సందర్భంగా ఈ నెల 19న తెలంగాణ యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ అధ్వర్యంలో నిర్వహించబడే వేడుకల బ్రోచర్‌ను గురువారం వీసీ యాదగిరిరావు ఆవిష్కరించారు. బిజినెస్ క్విజ్, బిజినెస్ ప్లాన్ పోటీలలో కామర్స్, మేనేజిమెంట్, బీబీఏ విద్యార్థులు పాల్గొని, నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. డీన్ అపర్ణ, రాజేశ్వరి, వాణి, చందుపట్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

పసుపు పంటపై అవగాహన



సిరికొండ: మండలంలోని గడ్కోల్ రైతు వేదికలో గురువారం రైతు ఉత్పత్తిదారుల సంఘం, స్పైస్ బోర్డు ఆధ్వర్యంలో పసుపు పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు. పసుపు సాగులో పాటించాల్సిన మెలకువలను వివరించారు. స్పైస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ సుందరేషన్, రాజమాణిక్యం, థామస్‌మోడీ, ఏఎంసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి,సంఘం చైర్మన్ శ్రీనివాస్, మార్క్స్, నరేష్,సీఈవో రవిశంకర్, రాజు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్సై రామ్ గురువారం తెలిపారు. సిరికొండకు చెందిన రియాజ్ అక్రమంగా తరలిస్తున్న క్వింటాలు రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎమ్మార్వై గంగరాజం ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ధర్పల్లి: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజన సూచించారు. మండల కేంద్రంలోని సీహెచ్‌సీని గురువారం వారు తనిఖీ చేశారు. ఆస్పత్రి సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డాక్టర్ మౌనిక, సీహెచ్‌వో జేమ్స్, డీపీఎంవో శ్రీనివాస్ హెల్త్ సూపర్‌వైజర్ భూలక్ష్మి, దినేష్, మురళి, సంతోష్ వాజిద్, రాము ఉన్నారు.

ముగిసిన మండలస్థాయి క్రీడాపోటీలు



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీలు గురువారం ముగిసాయి. కార్యక్రమానికి ఐడీసీఎంఎస్ తారచంద్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఎంఈవో రమేష్, వీడీసీ చైర్మన్ వినోద్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16న ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీ నిరసన

సుభాష్‌నగర్: వికారాబాద్ జిల్లా కలెక్టర్, అధికారులపై లగచర్లలో గ్రామస్తులు దాడి చేయడాన్ని నిరసిస్తూ 16న మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉద్యోగులు అందరూ నగరంలోని పవర్‌హౌజ్ కంపౌండ్‌కు సకాలంలో రావాలని, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతినిధులు కోరారు.

కొత్తపేటలో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు



నిజామాబాద్‌రూరల్: మండలంలోని కొత్తపేట గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ సహకారంతో విద్యు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయించారు. గ్రామంలో ఇటీవల గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ కాయిల్స్‌ను, అయిల్‌ను చోరీ చేశారు. ఈవిషయపై గ్రామస్తులు శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. దీంతో కరెంట్ సరఫరా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్యను తెలుసుకున్న భారతీయ కిసాన్ సంఘ్ కార్యకర్తలు రంగంలోకి సమస్యను పరిష్కరించాల్సిందిగా జిల్లా విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

దీంతో బుధవారం యుద్ధప్రతిపాదికన ఏడు ట్రాన్స్‌ఫార్మర్లను బిగించి రైతులకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. రైతులు కిసాన్ సంఘ్ పరివార్ నిజామాబాద్ అధ్యక్షుడు సాయిరెడ్డి, ఆల్ ఇండియా సెక్రటరీ కొండలసాయిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబిర్ ఆనంద్, సభ్యులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

సంక్షిప్తం

బెటాలియన్‌లో దంత వైద్య పరీక్షలు



డిచ్‌పల్లి: డిచ్‌పల్లిలోని పోలీస్ ఏడో బెటాలియన్‌లో గురువారం సిబ్బందికి శీను నాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలోదంత పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా బెటాలియన్‌లోని సుమారు 100 మంది కానిస్టేబుళ్లకు పరీక్షలు నిర్వహించి, దంత సంరక్షణపై వైద్యులు అవగాహన కల్పించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ విద్యార్థి రాజు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా రాజును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో శ్రీనివాస్, పీడీ మర్కంటి గంగామోహన్ అభినందించారు.

నూతన కారు ఆవిష్కరణ

నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని బోర్గాం(పి)లోని వరుణ్ మోటార్స్ షోరూంలో గురువారం నిర్వాహకులు కొత్త కారు లాంచింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మారుతీ న్యూ డిజైర్ కారును మేయర్ దండు నీతూకిరణ్ మార్కెట్‌లోకి విడుదల చేశారు. కారు బుకింగ్‌చేసుకున్న కస్టమర్లకు మేయర్ కారు కీస్ అందజేశారు. అన్ని రకాల ఆధునిక హంగులతో ఈకారు అందుబాటులో ఉన్నట్లు జనరల్ మేనేజర్ రమణ గుప్తా తెలిపారు.

అహిల్యాబాయి హోల్కర్ పుస్తకం..



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని విక్టరీ జూనియర్ కాలేజీలో గురువారం లోకమాత అహిల్యాబాయి హోల్కర్ జయంతి సందర్భంగా సామాజిక సమరసత వేదిక ఇందూరు జిల్లా ఆధ్వర్యంలో అహిల్యాబాయి హోల్కర్ జీవితచరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌బాబు, జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీను నాయక్, అధ్యక్షుడు దేవిదాస్, ఉపాధ్యక్షుడు గజానంద్, కార్యదర్శి సృజన్‌రెడ్డి, కన్వీనర్ గంగనర్సయ్య, కళాశాల కరస్పాండెంట్ మధుసూదన్‌జోషి, సంగం సంతోష్ పాల్గొన్నారు.

బాలోత్సవంలో సిర్‌పూర్ విద్యార్థుల ప్రతిభ

మోపాల్: మోపాల్ శివారులోని ప్రెసిడెన్సీ పాఠశాలలో జరిగిన బాలోత్సవంలో సిర్‌పూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. నాటిక ప్రదర్శనలో విద్యార్థులు బహుమతులు గెలుచుకోవడం అభినందనీయమని హెచ్‌ఎం సత్యనారాయణ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను గురువారం పాఠశాలలో అభినందించారు. ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి నీలేష్, వందన, లలిత పాల్గొన్నారు.

బదిలీ అయిన అధికారులకు సన్మానం



సుభాష్‌నగర్: ఇటీవల టీజీ ఎన్పీడీసీఎల్ బదిలీల్లో భాగంగా నిజామాబాద్ డివిజన్ నుంచి వేరే డివిజన్లకు బదిలీ అయిన అధికారులను గురువారం డీఈ శ్రీనివాసరావు తన కార్యాలయంలో సన్మానించారు. సన్మానం పొందిన వారిలో తోట రాజశేఖర్, సుహాసిని, గంగారం నాయక్, సుమిత, శ్రీనివాస్, గంగాశేఖర్, నాగ శర్వాణి, గోపి, అహ్మద్, జాకీర్‌అలీ, శివాజీ, గణేష్ ఉన్నారు. కార్యక్రమంలో ఏడీఈలు చంద్రశేఖర్, అశోక్, వీరేశం, సిబ్బంది ప్రసాద్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సారెడ్డి, బాబా శ్రీనివాస్, మిథున్, అహ్మద్, భరత్, అశోక్ పాల్గొన్నారు.

నూతన షోరూం ప్రారంభం



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని గోశాల కాంప్లెక్స్ గోదాం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యునైటెడ్ ఏజెంట్స్ దుకాణాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దుకాణంలో అన్ని రకాల చిన్నపిల్లల వస్తువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. షాపు యజమానులు రాజేష్, రూప, విశాల్ పాల్గొన్నారు.

షుగర్‌వ్యాధిపై అవగాహన

నిజామాబాద్‌నాగారం: నగరంలో గురువారం ఐఎంఏ నిజామాబాద్, భారతీయ పిల్లల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ షుగర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా షుగర్‌వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐఎంఏ అధ్యక్షుడు దామోదరరావు మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని సరైన సమయంలో తీసుకుంటే వ్యాధిని నయం చేయవచ్చన్నారు. ఐఎంఏ ప్రతినిధులు శ్రీశైలం, నేతి బాలేష్, రాజేంద్రప్రసాద్, అజ్జ శ్రీనివాస్, వినోద్ కుమార్‌గుప్తా, వినయ కుమార్, రాఘవేంద్ర, గాంధీ, గోపికృష్ణ, శ్రీధర్‌రావు, అర్చన, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం!

నిజామాబాద్ రూరల్: మాధవ నగర్ చెరువులో గ్రామానికి చెందిన రూప (35) అనే మహిళ గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు స్థానికులు పేర్కొన్నారు. రూప చెరువులో దూకినపుడు స్థానికులు చూసి ఆమెను బయటకు తీశారు. ఈ విషయం పై రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో ఆరిఫ్‌ను వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం అందలేదని వివరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ రూరల్: నగరంలోని వీహెచ్‌పీ జిల్లా కార్యాలయంలో గురువారం ప్రఖండ కమిటీల ఎన్నికలు నిర్వహించారు. గురువారం కోటల్లి, గాజుల్‌పేట, వినాయక్‌నగర్, ఎల్లమ్మగుట్ట ప్రఖండల 50 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోగా, వారు బాధ్యతలు స్వీకరించారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేష్‌ఠాకూర్, కార్యదర్శి గాజుల దయానంద్, ఉపాధ్యక్షుడు ఆనంద్, సహకార్యదర్శి దాత్రిక రమేష్,కోశాధికారి శేఖర్, నగర కార్యదర్శి రాంప్రసాద్, భజరంగ్‌దళ్ నాయకులు అఖిల్, సురేష్, మహేశ్, తదితరులున్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

నిజామాబాద్ రూరల్: పశువులకు అంటువ్యాధులు రాకుండ టీకాలు వేయించాలని పశుసంవర్ధకశాఖ ఏడీఏ గంగాధరయ్య పేర్కొన్నారు. రూరల్ మండలంలోని శ్రీనగర్ గ్రామంలో గురువారం పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడిరైతులకు పశుపోషణపై పలు సూచనలు చేశారు. మండల పశువైద్యాధికారి బాబురావు, పశువైద్యనిపుణులు గోపికృష్ణ,శిరిష, చంద్రకాంత్, శివకుమార్, సునీల్‌కుమార్, శివకృష్ణ, పాడిరైతులు పాల్గొన్నారు.

ఘనంగా భీమన్న పండుగ

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో గురువారం ఆదివాసి నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో భీమన్న పండుగను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు. సంఘ సభ్యులు గంగాధర్, శేఖర్, సాయిలు, మోహన్, శ్రీను, సాగర్, బాలయ్య, సాయిబాబా, కిషన్, ఎర్రన్న, రాజు, సతీష్, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగులు ఐకమత్యంతో ఉండాలి

నిజామాబాద్‌నాగారం: బీసీ ఉద్యోగులు ఐకమత్యంతో ఉండి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని సంఘ అధ్యక్షుడు కరిపె రవీందర్ అన్నారు. జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం గురువారం నగరంలోని జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమగ్ర సర్వే అధికారులకు బీసీ ఉద్యోగస్తులు సహకరించాలని, బీసీల వాటా తెలిస్తే బీసీలకు రాజకీయాలలో, ఉద్యోగా లలో అనేక అవకాశాలు దక్కుతాయన్నారు. సంఘ ప్రతినిధులు ఆంజనేయులు ఆకుల ప్రసాద్, చంద్రమోహన్, చిట్టి నారాయణరెడ్డి, ప్రభాకర్, నాగరాజు, రవిచంద్ర, గోవర్ధన్, ధుసూదన్, భూమన్న, విజయభాస్కర్ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి



నిజామాబాద్ అర్బన్ : వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ జేఏసీ, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను అరికట్టేలా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. నాయకులు శేఖర్, నాగరాజు, అలుక కిషన్, అమృత్‌కుమార్, రమణారెడ్డి, ప్రశాంత్, మోహన్‌రెడ్డి, కిషన్, యోహాన్, రవీందర్, గైని గంగారాం, కృష్ణమూర్తి, శ్రీనివాస్, కిశోర్ పాల్గొన్నారు.

ఫిల్టర్‌బెడ్ పరిశీలన



నిజామాబాద్ సిటీ: నగర శివారులోని వాటర్ ఫిల్టర్ బెడ్‌ను గురువారం మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ పరిశీలించారు. ఖిల్లాలోని తాగునీటి సరఫరా చేసే ఫిల్టర్ బెడ్, పంపింగ్ యంత్రాలు, జనరేటర్లను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఇటీవల తరచుగా తాగునీటి సమస్యలు వస్తున్నందున నగరానికి సరఫరా జరిగే ఫిల్టర్ బెడ్ పరిస్థితిని సిబ్బందిని ఆయన అడిగి తెలుసుకున్నారు.

చెత్త తరలింపు ఆటోలకు జియో ట్యాగింగ్..

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త తరలించే ఆటోలు, ఇతర వాహనాలకు గురువారం జియో ట్యాగింగ్ చేశారు. ఇంటింటికీ తిరుగుతూ చెత్త సేకరించే వాహనాలు క్రమం తప్పకుండా చెత్తను సేకరించేవిధంగా ఆటోలు ఎటు వెళ్తున్నాయో పరిశీలించవచ్చని అధికారులు తెలిపారు. ప్రతీ ఆటోకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఈమేరకు వాహనాలను డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ పరిశీలించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,100	వెండి(కిలో)	93,000
22 క్యారెట్స్	71,132		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
జిర్మినుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

'సహకార వారోత్సవాలు'



సుభాష్‌నగర్: నగరంలోని ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌డీసీసీబీ వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి సహకార జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ రైతులతో సహకార వ్యవస్థకు అవినాభావ సంబంధం ఉంటుందని తెలిపారు. రైతు సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. డైరెక్టర్ గోర్కంటి లింగం, సీఈవో నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. అలాగే నగరశివారులోని బోర్గాం(పి) సొసైటీ వద్ద చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి సహకార జెండాను ఎగురవేశారు. సహకార యూనియన్ ప్రిన్సిపాల్ వెంకయ్య, మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా షెషియన్)

స్క్రీన్-1	మట్కా (తెలుగు)-10.25,4.35, 10.40 లక్కీ భాస్కర్(తెలుగు)-1.40,7.35
స్క్రీన్-3	అమరన్(తెలుగు)-1.25 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ (తెలుగు)-9.30,12.50, 4.10,7.30,10.50
స్క్రీన్-2	మట్కా(తెలుగు)-12.10,3.35,7.00, 10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 9.50 సింగం అగైన్ (హిందీ)-1.20 లక్కీ భాస్కర్ -4.30,7.45,11.00
స్క్రీన్-4	భూల్ భులయ్యా (హిందీ)=12.35 క(తెలుగు)-4.00 అమరన్(తెలుగు)-7.15 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)